ప్రభాత సమాచారం
Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
గురువారం | 24 అక్టోబర్ 2024 | 10 పేజీలు



## ఎఫ్ఆర్ఓపై చర్యలు తీసుకోవాలి

అటవీశాఖ కార్యాలయం ఎదుట ఆదివాసీల ధర్నా



# రైతు సమస్యలే.. ప్రధాన ఎజెండా

- రుణమాఫీ, రైతు భరోసా కోసం బీఆర్ఎస్ పోరుబాట
- నేడు ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక
- మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా, రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండే ఈ పోరుబాట ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సభకు సంబంధించిన ఏర్పాట్లను జోగు రమాన్న ఆధ్వర్యంలో పూర్తి చేశారు. జన సమీకరణ కోసం కొన్ని రోజుల నుంచి గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటించారు. కేటీఆర్ సభకు రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రామన్న పిలుపునిచ్చారు.

## రైతు చూస్తుండగానే.. ఎద్దుపై పెద్దపులి దాడి

- బోథ్ మండలం రేండ్లపండి గ్రామంలో బెబ్బులి..
- నాలుగు రోజులుగా పంట చేలల్లో సంచారం
- పులి అరుపులు విని పరుగులు తీసిన గ్రామస్థులు
- తీవ్ర భయాందోళలో సమీప గ్రామాల ప్రజలు



రైతు చూస్తుండగానే ఎద్దుపై పెద్దపులి దాడి చేసిన ఘటన బోథ్ మండల పరిధిలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షి, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాబేరతండా గ్రామానికి చెందిన రైతు జాదవ్ దిలీప్ రేండ్లపండ్లి గ్రామంలోని ఉన్న తన పొలంలో ఎడ్లను మేపుతున్నాడు. ఆయన చూస్తుండగానే ఒక్కసారిగా పెద్ద పులి దాడి చేసింది. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన రైతు ఈ విషయం గ్రామస్తులకు చెప్పాడు. దాంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అలజడి సృష్టించడంతో పులి వెనుతిరిగింది. పెద్ద పులి వచ్చిందన్న సమాచారం తెలియడంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## రక్తదానంపై అపోహాలు వద్దు

- సమాజ సేవల్లో పాల్గొనాలి
- రామగుండం సీపీ శ్రీనివాస్ పిలుపు



రక్తదానంపై ఎవరూ అపోహాలు పెట్టుకోవద్దని, ఆపద పరిస్థితుల్లో మీరు అందించే రక్తం బాధితుల ప్రాణాలు కాపాడుతుందని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంచిర్యాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

## కమ్మేసిన పొగమంచు..

ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం పొగమంచు ఆవరించి ప్రజలను గిలిగింతలు పెట్టింది. తెల్లవారు జామున నుంచి ఉదయం పది గంటల వరకు పొగమంచు వాతావరణం వీడలేదు. ఓవైపు చలి ఉన్న మరోవైపు మంచును చీల్చు కుంటూ సూర్యుడు లోకానికి వెలుగులు పంచాడు. తనదైన నులి వెచ్చని కిరణాలతో చలి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాడు. పొగ మంచు జిల్లా వాసులను కనువిందు చేసింది. రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, పంట పొలాలు ఎటుచూసినా పొగ మంచు దట్టంగా పరుచుకోవడంతో రోడ్లు పూర్తిగా మసక బారిపోయాయి. మొత్తం మీద పొగ మంచుతో ఆదిలాబాద్ జిల్లా మరో కాశ్మీర్‌లాగా అందాలతో ఆకర్షణీయంగా కనిపిస్తూ మంత్ర ముగ్ధుల్ని చేసింది.



## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

జాతీయ రహదారి 163 నిర్మాణానికి జైపూర్ మండలంలో నిర్వహిస్తున్న భూసేకరణ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ ఆదేశించారు. బుధవారం సర్వే పనులను పరిశీలించారు.



వివరాలు 4లో

## భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనందరావు పటేల్



భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్‌గా ఎండి. ఫరూక్ అహ్మద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పని చేసిన ఆనందరావు పటేల్‌కు చైర్మన్ పదవి దక్కడంపై హర్షం వ్యక్తమవుతోంది.

# పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- రక్తదానంపై అపోహలు వద్దు
- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్
- మొత్తం 100 యూనిట్ల రక్తం సేకరణ



**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ వారు రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో, ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటంలో తమవంతు సహాయము గా రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని మిమి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం రక్తదానం చెసిన వారీకి ప్రశంస పత్రలను అందించి సిపి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.బాస్కర్ ఐపీఎస్., మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్సెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ మహేందర్,సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబంది పాల్గొన్నారు.






## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను ఎంపీ గోడం నగేష్, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌లతో కలిసి ప్రారంభించారు. ప్రతి మహిళను కోటీశ్వరాలిని చేయాలనే ఆలోచనతో మహిళలను వ్యాపారంలో ప్రోత్సహిస్తోందన్నారు. కుటీర పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించడమే కాకుండా వారికి అందులో రాణించేందుకు శిక్షణ సైతం అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మహిళా స్వయం సహాయక సభ్యులు, మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. వ్యాపారరంగంలో వృద్ధి సాధించి తమ కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలవాలని, ఇతరులకు ఆదర్శప్రాయం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.



## విద్యారంగ వ్యతిరేక విధానాలను వీడనాడాలి

### కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన




**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లెనిన్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివచ్చి ప్రధాన ద్వారం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక చదువుకు దూరం కావాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఎన్నికలకు ముందు విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెబుతున్న నేతలు ఆ తర్వాత అధికారంలోకి రాగానే ఆ విషయాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను విద్యకు దూరం కాకుండా చూడాలన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేశవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాకు వచ్చిన వనపర్తి ఎమ్మెల్యే



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదిలాబాద్ కు విచ్చేసారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందంటున్నారు. అలాగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోను పార్టీ విజయ ఢంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు రంగినేని శాంతన్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీష్, యెల్మెల్వార్ రామ్ కుమార్, ఇమ్రాన్, నాయకులు పోరెడ్డి కిషన్, ఎం.ఏ షకీల్,సింగిరెడ్డి రామ్ రెడ్డి, మొహమ్మద్ రఫీక్, బూర్ల శంకరయ్య, అల్చెట్టి నాగన్న ఉన్నారు.



## ఆధ్యాత్మిక చింతన ఉండాలి

### సప్త ముగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఇచ్చోడ, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** బుధవారం ఇచ్చోడ మండలంలోని మల్యాల గ్రామంలో స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర శుద్ధ పౌర్ణమి నుండి బహుళషష్టి వరకు వారం రోజుల పాటు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామకోటి జపయజ్ఞ స్తహం ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ శివానంద భారతి స్వామి వారిని ఎమ్మెల్యే సన్మానించి స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క చేతితో సహాయం చేస్తే దేవుడు మనకు 100 చేతులతో ఆదరిస్తాడని అన్నారు. ప్రతీ ఒక్కరు కూడా దైవ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కంది

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కలిసారు. బుధవారం హైదరాబాద్ లోని నివాసంలో భేటీ అయి పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పంటలు నష్టపోయిన ఆదిలాబాద్ రైతులకు నష్ట పరిహారం అందించినందుకు, ఎకరానికి 10 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు నిర్ణయం తీసుకున్నందుకు మంత్రికి కంది కృతజ్ఞతలు తెలిపారు. బేల మండలానికి ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ కమిటీని కేటాయించాలని విన్నవించారు. జైనథ్ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## కాంట్రాక్ట్ వైద్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (రిమ్స్) ఆదిలాబాద్ లో కాంట్రాక్టు ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ లు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్లు, సీఎంఓ/సీఏఎస్ పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. వివరాలకు జిల్లా వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు. ఈనెల 29న 10:30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు డైరెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు 08732-358086, 9848057606 కు సంప్రదించాలని కోరారు.

# 28న అదిలాబాద్ జిల్లాకు బీసీ కమిషన్ బృందం రాక

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 28 న అదిలాబాద్ కు రానున్నారని బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు. అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ , మంచిర్యాల ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 28 న అదిలాబాద్ లోని జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి బిసి కమిషన్ బుధవారం హైదారాబాద్ నుండి

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజాలింగు తదితరులు ఉన్నారు.



## అదనపు తరగతి గదుల
# నిర్మాణానికి భూమిపూజ

**ఇచ్చోడ, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ (గురుకుల) పాఠశాలలో నూతనంగా అదనపు గదుల నిర్మాణానికి రూ. 45 లక్షలతో ఎంపీ గోడం నగేష్‌తో పాటు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎంపీ,ఎమ్మెల్యే లను పాఠశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**ఇచ్చోడ, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116/- చొప్పున ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ పథకం అనేది దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల ప్రిన్సిపాల్‌కు సన్మానం



**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బోథ్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి. సంగీత ను బోథ్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. రాష్ట్రంలోనే మంచి పేరు ఉన్న బోథ్ గురుకుల కళాశాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని, సంఘం తరపున పాఠశాలకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎలక రాజు, ప్రధాన కార్యదర్శి మొరుగు ప్రభాకర్ మునేశ్వర్ సోమన్న, భీంరావు పాటిల్, లక్ష్మణ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిర్సన్న గ్రామంలో శిక్షణా కలెక్టర్ల పర్యటన



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బేల మండలంలోని సిర్సన్న గ్రామంలో బుధవారం శిక్షణా ఐఏఎస్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, రేషన్ దుకాణాలు, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పిల్లలతో మాట్లాడారు. పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక తదితర ప్రభుత్వ పథకాలను పరిశీలించారు. వివిధ క్యాడర్‌లకు సంబంధించిన శివమ్, పనీత్, సోనియా, నమ్రత, రవికుమార్ ఐదుగురు శిక్షణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అధికారులు మాట్లాడుతూ మా శిక్షణలో భాగంగ బుధవారం సిర్సన్న గ్రామానికి రావడం జరిగిందన్నారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తులం బంగారం ఇవ్వాలి




**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.1,00,116/-చొప్పున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించి దేశానికి దిక్సూచిలా నిలిచిందన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు ఒక తులం బంగారం జోడించి ఇస్తామని ప్రకడ్బాలు పలికారని తీరా గెలిచిన తర్వాత మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు సురేందర్ యాదవ్, ఎలుక రాజు, రుక్మాన్సింగ్, తదితరులు ఉన్నారు.

# సీపీఐ(ఎం) మహాసభలు జయప్రదం చేయండి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఈనెల 25 న జరిగే సీపీఐ(ఎం) పార్టీ ఆదిలాబాద్ రూరల్ మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంకా రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట రూపకల్పన చేసేందుకే ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధికై, మండలం లోని గిరిజన గ్రామాల అభివృద్ధికై తీర్మానాలు చేయడం జరుగుతుందిన్నారు. రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ భూ నిర్వసితులకు నష్ట పరిహారం రూ.25 లక్షలు ఇవ్వాలని, సాత్నాల ఎడమ కాలువ నుండి పంట భూములకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి మల్లేష్ జిల్లా నాయకులు హాజరువుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, నాయకులు ఆశన్న, స్వామి, విష్ణు పాల్గొన్నారు.

## పొచ్చర జలపాతాన్ని పర్యటక కేంద్రంగా
# తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన పొచ్చర జలపాతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పొచ్చర జలపాతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొచ్చర జలపాతం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. జలపాతం అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని త్వరలోనే అన్ని వసతులను జలపాతం వద్ద కల్పిస్తామని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, అటవీశాఖ అధికారులున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి
### మహిళ శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొచ్చర వాటర్ ఫాల్స్ దగ్గర ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ రాజార్శి షాతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. మహిళ శక్తి క్యాంటినులో జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ టిఫిన్ చేసి బావుందని ప్రసంశించారు. పర్యాటకులకు మంచి భోజనం అందించాలని కష్టపడితే కచ్చితంగా ఏదుగుతారన్నారు. కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలమడుగు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**తలమడుగు, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ దే సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ అలాం ఆదేశాలతో తలమడుగు సబ్ ఇన్స్పెక్టర్ అంజమ్మ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు విద్యార్థినులు పోలీసులు వినియోగించే ఆయుధాలు సాంకేతిక వినియోగం షి టీం భరోసా, సైబర్ క్రైమ్ సెక్యూరిటీ విభాగాలు విధులు ప్రజల రక్షణలో పోలీసుల సేవలు పోలీసుల ప్రతిభ, త్యాగాల గురించి క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రమశిక్షణతో చదువకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ వెంకటరమణ, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, మురళిదర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ లేఅవుట్లు చేస్తే చర్యలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండి ఖమర్ అహ్మద్ స్పష్టం చేశారు. పట్టణంలోని భాగ్యనగర్, చిలుకూరి లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన అక్రమ లే అవుట్ల బండలను జేసీబీ సాయంతో అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తు మధ్య అక్రమ లేఅవుట్ని తొలగించారు. మున్సిపల్ టిపిఓ సుమలత, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేందర్, టూటౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ ఉన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

# రేషన్ సరుకులు సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**





**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎ.ఎస్.ఓ. వేణులతో కలిసి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, రేషన్డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్కార్డు లబ్దిదారులకు బియ్యం, సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. చౌకధరల దుకాణంలో లభించే సరుకుల వివరాలు, నిల్వలు, ధరల వివరాలు ప్రదర్శించాలని, రేషన్షాప్ డీలర్ సంబంధిత రేషన్ప్ నంబర్, చిరునామా, మొబైల్ నంబర్ నోటీస్ బోర్డులో ఉంచాలని తెలిపారు. సరుకులు పంపిణీ సమయంలో డీలర్ ఖచ్చితంగా ఉండాలని, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని రేషన్షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రిజిస్టర్లలో సేవల వివరాలు నమోదు చేయాలి : కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఆశా కార్యకర్తలు అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల వివరాలను రిజిస్టర్ల లో ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధ వారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాల యాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డా.హరీష్జ, వైద్యాధికారి కృపాబాయి, ప్రోగ్రాం అధికారి డా.ఫయాజ్లతో కలిసి ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తాము అందిస్తున్న ఆరో గ్య కార్యక్రమాలు, సేవల వివరాలను రిజిస్ట ర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని తెలి పారు. జిల్లాలో 651 మంది ఆశా కార్య కర్తలు పని చేస్తున్నారని, వీరికి 3 వేల 515 రిజిస్టర్లను అందించడం జరుగుతుం దని, ఈ రిజిస్టర్లలో 17 రకాల వైద్య సేవ లు గురించి వివరంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ ఆరోగ్య సమాచారం, అర్హులైన దంపతులు, గర్భవతులు, బాలిం తలు, నవజాత శిశువులు, పిల్లల సంరక్షణ, శిశువులు-పిల్లలకు వ్యాధి నిరోధక టీకా లు, పౌష్టికారలోపంతో బాధపతులున్న పిల్ల లు- వారి అందించే వైద్య చికిత్సలు, ఐరన్ మాత్రలు, మరణాల రిజిస్టర్, అసంక్రమణ వ్యాధులు- వాటి నియంత్రణకు అందించే మందులు, ప్రజలు పొందుతున్న వైద్య సేవలు, మలేరియా, బోదకాలు, డెంగ్యూ జ్వర బాధితులు-అందిస్తున్న వైద్య సేవలు, క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణపై నమోదు అవగాహన కార్యక్రమాలు పొందుపరిచి ఉంచడం జరిగిందని, తదితర అంశాల సంబంధిత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రిజిస్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ద్వారా ఆశా కార్యకర్తలకు అందించాలని, ఆశా కార్య కర్తలు తమ పరిధిలోని గర్భిణుల వివరాలు నమోదు చేసి సమీప ప్రభుత్వ ఆసు పత్రులు, ఆరోగ్య కేంద్రాలలో సకాలంలో వై ద్య పరీక్షలు నిర్వహించుకొని, అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రసవం కొరకు గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసు కురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్, మాస్ మీడియా అధి కారి బుక్క వెంకటేశ్వర్, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ



**కాగజ్నగర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** కాగజ్నగర్ పట్టణంలో బుధవారం రిటైర్డ్ఎంప్లాయిస్ ఉద్యోగ సంఘ భవన్లో పోలీసు అమరవీరుల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు జయదేవ్ మాట్లాడుతూ ప్రజలకోసం పోలీసులు తమప్రాణాలను ఫణంగా పెడతారన్నారు. కాగజ్నగర్, పెంచికల పేటల లో సీఐ శంకరయ్య, ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల త్యాగం మరువలేని దన్నారు. కార్యక్రమంలో ఎస్సై దీ కొండ రమేష్తో పాటు పోలీసులు, యువకులు లహం రాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. దహెగాం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసు స్టేషన్లో బుధవారం ఎస్సైరాజు ఓపెన్హౌజ్ కార్య క్రమం నిర్వహించారు. ఆయుధాల గురించి విద్యార్థుల కు వివరించారు. విద్యార్థులు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్సై రమేష్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూసేకరణ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి



**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-విజయవాడ వరకు తలపెట్టిన రహదారి నిర్మాణానికి జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధ వారం టేకుమట్ల, ఎల్కంటి, శెట్పల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కుందారం, రొమ్మి పూర్, కిష్టాపూర్,వేలాల గ్రామాల్లో పర్య టించి సర్వే తీరును తెలుసుకున్నారు. కల క్టర్ మాట్లాడుతూ మంచిర్యాల-విజయవాడ జాతీయ రహదారి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని జిల్లా పరిధిలో 110 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉండగా ఇప్పటికే 83 హెక్టార్ల భూమి ప్రభుత్వానికి అప్పగిం చామన్నారు. రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమ తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. రహదారి నిర్మా ణంలో భాగంగా సేకరణ జరుగుతున్న భూ ముల సంబంధిత అంశాలపై అధికారులు భూ యాజమానులు రైతుల సమన్వయంతో త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఆర్డీవో రాములు, తహసీల్దార్ వనజారెడ్డి, రైతులు పాల్గొన్నారు. జిల్లాలో ఆశా కార్యకర్తలు అందిస్తున్న ఆరోగ్య కార్య క్రమాల వివరాలను రిజిష్టర్లలో నమోదు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో డీఎంహెచ్వో హరీ ష్రాజ్, వైద్యాధికారి కృపాబాయి, ప్రోగ్రాం అధికారి ఫయాజ్తో కలిసి ఆశా కార్యకర్తల కు రిజిష్టర్లను అందజేశారు. కలెక్టర్ మా ట్లాడుతూ జిల్లాలో 651 మంది ఆశా కార్య కర్తలు పనిచేస్తున్నారని,3,515 రిజిష్టర్లను అందించామని, రిజిష్టర్లలో 17 రకాల వైద్య సేవల గురించి వివ రంగా ఇవ్వడం జరిగిందన్నారు. వైద్యాధికారులు అనిల్, వెంకటేశ్వర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి




**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాదిగ హక్కుల దండోరా (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగ అన్నారు. ప్రెస్ క్లబ్లో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెవెళ్ళ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలన్నా రు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. లెదర్ పార్కులకు నిధులు కేటాయించాలని, డిసెంబ రులోగా కార్పొరేషన్కు చైర్మన్ను నియమించాలన్నారు. ఎల్కంటి జనార్దన్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు కదారి రమేష్ మాదిగ, నాయకులు వడ్లకొండ సంజీవ్, అటకపురం సమ్మయ్య, కొప్పర్తి రాజం, పురుషోత్తం, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మంజూరు చేయాలని వినతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** తాండూర్ మండలంలోని కత్తెర్ల నుండి బర్లగూడెం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి బుధవారం హైదరాబాద్లోని ఎమ్మె ల్యే నివాసంలో బోయపల్లి మాజీ సర్పంచి భీమా సునీత, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే రోడ్డు మంజూరుకు కృషి చేస్తానన్నారు.



## ఉపాధ్యాయురాలికి సన్మానం..

**జన్నారం, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం వినాయక నగర్కు చెందిన సౌమ్య ఒక ఉద్యోగం కాకుండా రెండు గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించింది. పోలీస్ జాబ్ ట్రైనింగ్ లో ఉండగానే టీచర్ జాబ్ సాధించినందుకు బుధవారం వినాయకనగర్ మండలి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండల్ సభ్యులు జి మోహన్ రెడ్డి ,సుజాత. హరికృష్ణ, అంజన్న,నవిత. విద్యాసాగర్, మసూద్ పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌజ్..

**తాండూర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మాదారం పోలీస్స్టేషన్లో ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఎస్ఐ సౌజన్య విద్యార్థులకు పోలీస్స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, సైబర్ మోసాలకు అవగాహన కల్పించారు. కాసిపేటలో ఎస్ఐ ప్రవీణ్కుమార్ సోమగూ డెంలోని పాఠశాలల విద్యార్థులకు వివరించారు.





## ఘనంగా గంగా మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

**బెజ్జూర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం మత్స్యకారులు ఘనంగా గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగమాత విగ్రహాన్ని భాజా భజంత్రీలతో, మంగళ హారతుల మధ్య ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్ల ఇస్తారి,ఉప అధ్యక్షులు పాకాల బిచ్చయ్య,కుల పెద్దలు గుమ్ముల బాలయ్య,గాండ్ల వాగయ్య,గాండ్ల పోషయ్య,ఎల్లెల భీమయ్య మత్స్యకార యూత్ సభ్యులు యూత్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన కృట రక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా మరియు భోజనం సదుపాయం కల్పించి బుధవారం 11 మందికి ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత పంపించడం జరిగింది. అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందిని ప్రోత్సహించాలని కోరారు. ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 25న మినీ జాబ్‌మేళా

**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో గల ఉపాధి కల్పనా కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 10.30 గం౹౹లకు మినీ జాబేమేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ -హైదరాబాద్ సంస్థలో 30 ఫార్మాసిస్టు, 20 ట్రైనీ ఫార్మాసిస్టు, 20 ఫార్మసీ అసిస్టెంట్, 20 రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, హైదరాబాద్లో పని చేయవలసి ఉంటుందని, అభ్యర్థులు ఇంటర్ / డిగ్రీ / డి-ఫార్మసీ/ బి.ఫార్మసీ పూర్తి చేసి 18-35 సం?ల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 8247656356, 7207917714, 9110368501 నంబర్ల లో సంప్రదింవచ్చుని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయండి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు నవంబర్ 2, 3 తేదీలలో కాగజ్‌నగర్ పట్టణంలో జరగనున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జాఫర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సమావేశాల పోస్టర్లను కెరమేరి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.



## కాగజ్‌నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి



### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని కాగజ్‌నగర్ మున్సిపల్‌అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని అద నపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కాగజ్‌నగర్ మున్సిపాలిటీ అమృత్2.0 కింద ఎంపికైనందున మున్సిపల్ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కాగజ్‌నగర్ మున్సిపాలిటీ అమృత్ 2.0 ఫిదా ఎంపికైనందున మున్సిపాలిటీలో ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులతో పాటు వచ్చే 20సంవత్సరాల కొరకు చేపట్టే అభివృద్ధి పనులపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో జీఎస్ డ్రోన్‌ద్వారా మున్సిపాలిటీని చిత్రిస్తా మనిన్నారు. పదిసంవత్సరాలలో పట్టణవివరాలు, వచ్చే20 సంవత్సరాల నాటికి ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి ప్రణాళికలను శాఖలవారీగా 31లోగా మున్సిపల్ కమిషనర్‌కు అందించాలని తెలిపారు. మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



## విద్యార్థులకు బ్యాంకు పాసు బుక్కులు పంపిణీ చేసిన ఎంపీడీఓ

**కాగజ్‌నగర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా కాగజ్నగర్ మండలం జెడ్పిహెచ్ఎస్ ఆరెగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జీరో అకౌంట్ పాసుబుక్కులను కాగజ్‌నగర్ ఎంపీడీవో రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పొదుపు అలవాటు చేసుకునే ఉద్దేశ్యంతో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించేందుకు ఈ పాసు బుక్కులు ఉపయోగపడతాయని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో 114 మంది విద్యార్థులకు ఉచిత పాస్ బుక్కులు అందజేశామని ఇందుకు కృషి చేసిన ఎస్బిఐ నజురుల్ నగర్ బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్ కి మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్‌ను సన్మానించారు. ఈ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు రవి, లాలాజీ, మహేష్, కిరణ్ సత్యనారాయణ, పరమశివ, అనిత, సుగుణ పాల్గొన్నారు.

## సదస్సుకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్‌గౌడ్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడిజిల్లాకేంద్రాల్లో అన్ని కులాల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించే సదస్సులకు పూర్తిఏర్పాట్లు చేయాలని రాష్ట్రవెనకబడిన తరగతుల కమిషన్‌చైర్మన్ నిరంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయం నుంచి కమిటీసభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిరంగు, కార్యదర్శి బాలమాయాదేవితో కలిసి జూమ్ మీటింగ్‌ద్వారా అన్నిజిల్లాల కలెక్టర్‌లు, అదనపుకలెక్టర్‌లు, వెనకబడిన తరగ తుల సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వెనకబడిన తరగతుల కమిషన్‌చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సమగ్ర కులసర్వేపై సదస్సులను నిర్వహిస్తామన్నారు. ఈసదస్సుకు జిల్లా లోని అన్నికులాల ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థల సభ్యులను ఆహ్వానించాలని అన్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పా ట్లుచేయాలని తెలిపారు. జిల్లాకలెక్టరేట్ నుంచి అదనపుకలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ ఉమ్మడి



జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్‌లో ఈనెల28న వెనకబడిన తరగతుల కమీషన్ ఆద్వర్యంలో నిర్వహించే సదస్సుకు జల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థల సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అ?ధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సదస్సు విజయవంతంచేసే దిశగా చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరివేణు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వరరావు, జడ్పీసీఈవో లక్ష్మీనారాయణ, డీపీవో భిక్షపతిగౌడ్, సంక్షేమాధికారి సజీవన్ పాల్గొన్నారు.

## సీఐగా బాధ్యతలు స్వీకరించిన బుద్దె రవీందర్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ టౌన్ పోలీసుస్టేషన్ నూతనసీఐగా బుద్దె రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ డీవీ శ్రీనిసరావును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. బుద్దె రవీందర్ గతంలో ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ బాధితులకు సత్వరన్యాయం చేకూర్చే విదంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.



## కర్ర లారీలను అడ్డుకున్న లారీ ఓనర్స్ సభ్యులు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం వంజరి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఎస్పిఎం యజమాన్యానికి, లారీ అసోసియేషన్ యజమాన్యం మధ్య వాగ్వాదం జరిగింది. గత నెల రోజులుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ధర్నా చేస్తుండగా నేడు కర్ర లారీలను అడ్డుకోవడం జరిగింది. లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెన్న కిషోర్ బాబు రోడ్డుపై లారీకి అడ్డంగా పడుకొని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిరసన చేపట్టారు.

## ఎల్‌ఆర్‌ఎస్ ప్లాట్లను పరిశీలన

**కెరమెరి, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**



మండలంలోని హట్టిగ్రామ సమీపంలో కెరమెరికి చెందిన పలువురు ఎల్ ఆర్ఎస్ కోసం దర ఖాస్తు చేసుకోగా బుధవారం స్థలాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీతహసీల్దార్ నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం కెరమెరి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నిర్మిస్తున్న మరుగుదొడ్లను, మూత్రశాలలను పరిశీలించి పనులు నాణ్యతగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్ఏఎస్ సర్వే వివరాలను విద్యార్థుల వారీగా పొందుపరిచి వారాంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం ఎస్సీకాలనీలోని ఐసీడీఎస్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడజరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రత్యేక వంట గది నిర్మించాలని అంగన్‌వాడీ టీచర్ అదనపు కలెక్టర్‌కు దృష్టికి తీసుకువచ్చారు. ఆయనవెంట ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, డీటీ సంతోష్, ఏఈ నజ్మోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY




## ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం కృషి చేయండి

**భైంసా, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని భైంసా పట్టణ నాలుగవ వార్డ్ కౌన్సిలర్ చందూలాల్ సూచించారు. ఏపీ నగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగపరచి మెరుగైన ఫలితాలకు ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. శాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడెల్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శంకర్,, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు మోహన్, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు చోండి రాజేశ్వర్, ప్రాథమిక ఉన్నత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## స్వచ్ఛందంగా తానూర్ బంద్

**ముథోల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండల కేంద్రంలో బుధవారం హిందువుల ఆత్మాభిమానానికి ప్రతీక అయిన దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాపారస్తులు మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చాయి, దీంతో బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. భజరంగ్ దళ్ మరియు హిందువాహిని నాయకులు తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, తహశీల్దార్ లింగమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు, ఇటీవల హైదరాబాదులోని ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన విగ్రహ ధ్వంసంపై ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీలో జాతీయ సదస్సు



**బాసర, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బాసర ట్రిపుల్ ఐటీలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆర్జీయూకేటీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త నిర్వహించిన ప్రపంచీకరణ ప్రభావం గణిత శాస్త్ర సవాళ్లు అనే అంశంపై బుధవారం జాతీయ సదస్సు నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆదేశాల మేరకు గణిత శాస్త్ర నిపుణులు, ఆచార్యులులతో కలిసి ఆర్జీయూకేటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభో ఉపన్యాసం చేశారు. గణిత శాస్త్రం నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే పరిష్కార మార్గాలను వెలికి తీస్తుంన్నారు. ప్రధానంగా వాతావరణ నమూనాలను అర్థం చేసుకోవడంలో, ఇంజనీరింగ్ విద్యలో గణిత శాస్త్ర పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. వై.ఎన్.రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో మాత్రికల ప్రాముఖ్యతను తెలియజేశారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, గ్రాఫ్ థియరీలో దీని ఉపయోగాలను వివారించారు. ఫినిట్ డిఫరెన్స్ మెథడ్ థామస్ అల్గోరిథం ఉపయోగించిన తీరును ఈసందర్భంగా ప్రస్తావించారు. ఆనంతరం ప్రొఫెసర్ కె సత్యనారాయణ మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ యొక్క సంక్షిప్త జీవిత చరిత్ర, రచనలు, పెల్స్ ఈక్వేషన్, ప్రాచీన గణితానికి దాని ఔచిత్యం గొప్పదని గురించి తెలిపారు. ఈసందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్థిక సహకారం అందించినందుకు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సురేష్ దేవనపల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త జి తిరుపతి, అసోసియేట్ డీన్స్ డాక్టర్ పావని, చంద్రశేఖర్, మహేష్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సునీల్ కుమార్, రాగుల, బాల రాజు, సత్తన్న, సాయన్న, ప్రకాష్ అతిథి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశీదారు స్వాధీనం..



**ముథోల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బిద్రెల్లి చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న 1650 దేశీదా రును ముథోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టు కున్నారు. ఇటీవల చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించిన సమ యంలో, కామారెడ్డి జిల్లా మికునూరు గ్రామానికి చెందిన ప్రవీ ణ్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తూ దొరికాడు. అనుమతి లేకుండా మద్యం తరలిస్తున్నందుకు సంబంధించి పోలీసులు వాహనంతో పాటు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కార్యక్ర మంలో బాసర ఎస్సై గణేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పంతం నెగ్గించుకున్న మాజీ ఎమ్మెల్యే

## పార్టీ జెండా మోసిన నాయకుడికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి

**ముథోల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ముథోల్ నియోజకవర్గంలోని అతిపెద్ద మార్కెట్ అయినా భైంసా మార్కెట్ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన సీనియర్ నాయకుడు ఆనందరావు పటేల్‌కు ఎట్టకేలకు చైర్మన్ పదవి దక్కింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం బుధవారం రాత్రి విడుదల చేసింది. దీంతో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి సామాన్య కార్యకర్తకు దక్కిందని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గత సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ పోటీ చేసి ఓడిపోయారు. ఎన్నికలు అనంతరం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన మాతృ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీళ్ళ ఇద్దరికైన ముందు ఉన్న ఆనందరావు పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అయితే మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన అనుచరులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన మాజీ స్వర్గీయ మంత్రి గడ్డేన్న శిష్యుడు అయిన ఆనందరావు పటేల్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వలని కాంగ్రెస్ అధిష్టానానికి తెలియజేశారు. అయితే ఒకానొక దశలో గత రెండు నెలల క్రితం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆనంద్ రావ్ పటేల్‌కు దక్కే అవకాశాలు మొండుగా కనిపించాయి. అయితే మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తన అనుచరుడు ఓం ప్రకాష్‌లడ్డాకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టుబట్టడంతో కొలిక్కి రాలేదని కార్యకర్తలు తెలిపారు. దీంతో అప్పుడే మాతృ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి తనకున్న పాత పరిచయాలతో కాంగ్రెస్ అధిష్టానం వద్ద చక్రం దింపారని కార్యకర్తలు పేర్కొంటున్నారు. దీంతో ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ఆనందరావు పటేల్ కు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లభించిందని కార్యకర్తలు అభిప్రాయం పడుతున్నారు. ఏది ఏమైనా నిశ్శబ్ద విప్లవంతో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు అన్న వాదనలు ఇప్పుడు భైంసా పట్టణంలో సర్వత్రావ్యక్తమవుతున్నాయి.



## ఆలయల బాధితులతో ఎస్సై సమావేశం

**సారంగాపూర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వివిధ గ్రామాల ఆలయాల బాధిధులతో బుధవారం ఎస్సై శ్రీకాంత్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే 24 గంటలపాటు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆలయం, స్వర్ణ లోని కోదండ రామాలయం, జామ్ గ్రామంలోని శ్రీ పట్టాభి సీతా రామ ఆలయం, శ్రీ మహా లక్ష్మీ ఆలయాల బాధితులు పాల్గొన్నారు.




### గ్రంథాలయ ఛైర్మన్‌ను సన్మానించిన

## డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు



**నిర్మల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీని బుధవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు తన స్వగృహంలో బోకె, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ హరి రావు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆర్జమంద్ అలీని కోరారు. ఆయన పార్టీకి చేసిన సేవలను పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్‌గానియమించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమ భీంరెడ్డి, అబ్దుల్ హాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాందేడపు చిన్ను, ఈటల శ్రీనివాస్, మతీన్ అజహర్, జునైద్, కొట్టే శేఖర్, నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కొంతం గణేష్, రొడ్డ మారుతి రెడ్డి, గాజుల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వాహాలను తనిఖీ చేసిన డీఎస్పీ

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, జైనథ్ మండలాలలోని అంతర్రాష్ట్ర సరిహద్దులు జిల్లా పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను డిఎస్పి జీవన్ రెడ్డి బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, వాహనాల తనిఖీని పర్యవేక్షించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ ఫణిదర్, ఎస్సైలు తదితరులున్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ఇచ్చోడ, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని జాఫర్ కిరాణ బేకరీ ఇటీవల విద్యుత్ ప్రమాదంతో దగ్ధమైన విషయం తెలుసుకుని షాపును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. అనంతరం సురుకుంటి కృష్ణ రెడ్డి కుమారుడు ఇటీవల మృతి చెందిన విషయం మరియు బీఆర్ఎస్ నాయకులు అంబెకార్ పాండురంగ్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కేటీఆర్ జిల్లా పర్యటన..
## ప్రజలను మభ్యపెట్టడానికే

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతులేని అవినీతి జరిగిందని, పదేండ్లలో ఏంచేయలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి తప్పా మరొకటి కాదన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు పదేండ్లు అధికారం కట్టబెడితే ఏం చేశారంటూ ప్రశ్నించారు. స్కీముల్లో స్కాములు తప్పా పెద్దగా చేసింది ఏమీలేదని దుయ్యబట్టారు. ఐటీ కంపెనీల పేరుతో బినామీ కంపెనీలు పెట్టి కోట్లాది రూపాయలు దోపిడీ చేశారని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో కుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసి వెళ్లారన్నారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారంటూ విమర్శించారు. ఇప్పుడేదో రైతులపై ప్రేమున్నంటూ రైతులకు అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారన్నారు. మొసలు కన్నీరు కార్చడానికే ఆయన వస్తున్నారని స్పష్టం చేశారు.




# ఆదిలాబాద్ ఎఫ్ఆర్ఓపై చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఈనెల 22న రాత్రి 9 గంటల సమయంలో అకారణంగా తమపై చేయి చేసుకోవడమే కాకుండా కులం పేరుతో దూషిస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆదిలాబాద్ ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్ తో పాటు ప్రవీణ్ మిగతా 8 మంది అటవీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బుధవారం అటవీశాఖ కార్యాలయం ఎదుట ఆదివాసులు ఆందోళన చేపట్టారు. ఆదివాసుల పట్ల అటవీశాఖ అధికారులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గులాబ్ సింగ్ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు, కొర్రమ లక్ష్మీబాయి మాట్లాడుతూ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని దహిగూడ గ్రామానికి చెందిన కుమ్ర లక్ష్మీబాయి, నిరుద్యోగ పేద కొలాం యువకులు ఉపాధి నిమిత్తం ఎండిన కట్టెలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే ఈనెల 22న రాత్రి 9 గంటల సమయంలో తమ పిల్లలైన మడావి జంగు, ఆత్రం దేవరావు, మడవి ముత్తలు కట్టెలు తీసుకొని వస్తుండగా ఫారెస్ట్ అధికారులు జిల్లా కేంద్రంలోని గౌరమ్మ బట్టి, కుమ్మరివాడ దగ్గర అడ్డుకొని ముగ్గురు కోలం గిరిజనులను కొడుతూ, మూకుమ్మడిగా దాడి చేశారని తెలిపారు. తాము ఓదార్చేందుకు వెళ్లగా తనను సైతం కొట్టడమే కాకుండా ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్, ప్రవీణ్ అటవీ అధికారులు, మరో ఎనిమిది



మంది సిబ్బంది మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, కులం పేరుతో దూషిస్తూ కించపరిచారని తెలిపారు. వెంటనే ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తమకు న్యాయం జరగకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, కొలం, తుడుం దెబ్బ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఆదిలాబాద్‌లో పర్యటించే నైతిక హక్కు లేదు

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 24న కేటీఆర్ ఆదిలాబాద్‌కు రావడాన్ని ఖండిస్తున్నామని, రైతుభరోసా, రుణమాఫీపై సభ పెట్టడానికి ఆయనకు ఎలాంటి నైతిక హక్కులేదని డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు మొండిచేయి చూపింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేసిందని అన్నారు.



# సూరు వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ



**ఉట్నూర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఉట్నూరు మండలం దంతనపల్లికోలాంగూడ లో జరగనున్న కొమురం సూరు వర్ధంతి పోస్టర్లను వర్ధంతి కమిటీ నాయకులు విడుదల చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ ఆవరణలో శుక్రవారం జరగనున్న సూరు వర్ధంతిని విజయవంతం చేయాలని వర్ధంతి కమిటీ చైర్మన్ టేకం భీమ్రావు, నిర్వహణ కమిటీ కన్వీనర్ కుమ్ర రాజు, షురూ వారసుడు కుమురం లేతులు కోరారు. 1987లో స్వర్గస్తులయ్యారన్నారు. జోడిన్ ఘాట్ అడవుల్లో నిజాం సైన్యంతో పోరాడిన కొమరం భీమ్ అనుచరుడిగా ఉండి గిరిజనుల హక్కుల కోసం కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోలాం, తోటి, గోండు, నాయక్ పోడు, ప్రధాన్ తెగల ప్రజలకు సరైన వైద్య సేవలు అందక చిన్న చిన్న వ్యాధులకు పిట్టల రాలిపోతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి కోసం సవతి తల్లి ప్రేమ చూపెట్టకుండా నిధులు కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు. శుక్రవారం జరగనున్న సూరు వర్ధంతి కార్యక్రమానికి విద్యావంతులు, మేధావులు తరలిరావాలని కోరారు. కొలం యువజన సంఘం నాయకులు లక్ష్మణ్, ఆత్రం శ్రీను, ఆత్రం దినేష్, మడవి మహేష్, రాంశావుమీ పాల్గొన్నారు.

# గుజరాత్ మాదిరిగానే ఇక్కడా మద్దతు ధర ఇవ్వాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
గుజరాత్ లో కొనుగోలు చేస్తున్న విధంగానే పత్తి క్వింటాలుకు రూ. 8,800 మద్దతు ధర సైతం ఆదిలాబాద్ లో ఇవ్వాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. ఈ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలో పండించే పత్తి అందరికంటే నాణ్యతగా ఉంటుందని అలాంటప్పుడు గుజరాత్ లో ఇస్తున్న మద్దతు ధర ఆదిలాబాద్ లో ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. పత్తికి తేమ శాతం 8 నుండి 12గా నిర్ణయించడం సరికాదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గతంలో కొనుగోళ్ల ప్రారంభంలో 20% ఉన్న కొనుగోలు చేశారని గుర్తు చేశారు. అందుచేతనే ఈసారి సైతం తేమ శాతం 20 శాతం ఉన్న కొనుగోలు చేయాలని లేని పక్షంలో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే సీసీఐ అధికారులతో చర్చించాల్సి ఉండదన్నారు. 20 శాతం తేమ ఉన్న సిసిఐ అధికారులు కొనుగోలుపై కమర్షియల్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేష్, మార్కెట్ మాజీ చైర్మన్ లు మెట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, కుమ్ర రాజు, డైరెక్టర్ పరమేశ్వర్, గంగయ్య, రమణ, వేంకటేష్ ఉన్నారు.

### ఉమ్మడి జిల్లా సదస్సులను
## విజయవంతం చేయాలి
### రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్



**మంచిర్యాల, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో అన్ని కులాల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించే సదస్సులకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయం నుండి కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి బాల మాయాదేవి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కుల సమగ్ర సర్వేపై సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, సంచార జాతులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించాలని, సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సదస్సుకు సంబంధించి అందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ పాటు సచివాలయం సంబంధిత హెల్ప్ డెస్క్ వేరుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సదస్సు రోజున జరిగే ప్రతి అంశాన్ని మినిట్-టు-మినిట్ వీడియో చిత్రీకరించాలని, శాంతి భద్రతలకు ఎలాంటి అవరోధం కలుగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సదస్సు అన్ని కులాలకు సంబంధించి సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ కొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ లో ఈ నెల 28న వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### మహిళా శక్తి క్యాంటీన్‌ను
## ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొచ్చెర జలపాతం దగ్గర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన అధికారులకు, నాయకులకు, మహిళలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు టిఫిన్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు మంచి భోజనం అందించాలని కష్టపడితే ఖచ్చితంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమం..

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మావల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వంగ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు స్టేషన్ ను సందర్శించగా. వారికి పోలీసులు నిర్వహిస్తున్న విధులు, పనితీరు, ఆయుధాల వినియోగం పై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు సంప్రదించాలని సూచించారు. ట్రైన్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

### నీటి సరఫరాకు అంతరాయం
## కలగకుండా చూడండి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఫిల్టర్ బెడ్ లో మున్సిపల్ కమిషనర్ ఖమర్, ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ ఎస్ఈ గోపీచంద్ కౌన్సిలర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఫిల్టర్ బెడ్ లో జరుగుతున్న పనులు, వాల్ రిపేర్లు తదితర వాటిని పరిశీలించారు. పట్టణంలో త్వరలో నీటి సరఫరా పునరుద్ధరిస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ హామీ ఇచ్చారు.

## వ్యాధిగ్రస్తులు మందులు వాడాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
కుష్టు వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలని డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్‌లు అన్నారు. బుధవారం మావల మండలం వాఘాపూర్ కొలంగూలో పర్యటించారు. గ్రామంలో కుష్టు వ్యాధికి చికిత్స పొం దుతున్న రోగిని, వారి కుటుంబ సభ్యులను పరీక్ష చేశా రు. చికిత్స పూర్తయ్యే వరకు గ్రామానికి సంబంధించిన ఆశా కార్యకర్త నెలకోసారి రోగిని సందర్శించి పరిశీలించాలన్నారు.



# మహిళా కాంగ్రెస్ సభ్యత్వంలో అగ్రస్థానం సాధించిన అల్లూరి కృష్ణవేణి

### కృష్ణవేణిని ఢిల్లీకి ఆహ్వానించిన మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లాంబ
### అభినందించిన ఎస్టీసెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

**నిర్మల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా ఎస్టీసెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆమెను అభినందించారు. అదే విధంగా కృష్ణవేణిని మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లాంబ ఢిల్లీకి ఆహ్వానించారు. ఈ అద్భుత విజయాన్ని సాధించడం తెలంగాణ రాష్ట్రంలో నిర్మల్ జిల్లాకు గర్వకారణం అని బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. ఆమె సభ్యత్వ నమోదులో చేసిన కృషిని గుర్తించి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆమెను అభినందించిందని తెలిపారు. కృష్ణవేణి ప్రదర్శన స్థానిక మహిళా నేతలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.తెలంగాణలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవ్వడంలో కృష్ణవేణి సత్తా చాటడాన్ని ఆమె సహచరులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





# ఛలో హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వండి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఉందని కావున ఈ మహా ధర్నాకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్శనాల నాగేష్ కోరారు. ఈ విషయమై బుధవారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ సిబ్బంది పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న చేపట్టే మహాధర్నాకు కార్మికులందరూ పాల్గొనాలన్నారు. సమస్యలు పరిష్కరించుకోవడంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలని ఈ మహాధర్నాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్మికులపై ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి స్వామి, డ్రైవర్ విభాగం అధ్యక్షులు జనార్దన్, జనరల్ సెక్రెటరీ అజీమ్, భోజు, షబ్బీర్ దయానంద్, కుమార్, పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను
## జయప్రదం చేయాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
అక్టోబర్ 27, 28 న పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయలని ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి మెస్రం భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. అందుకే అక్టోబర్ 27,28 తేదీలలో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని లో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు, పాలకుల విధానాలు తదితర అంశాలపై బోధనలు, చర్చలు, నిర్ణయాలు ఉంటాయని, ఈ వర్క్ షాప్ కు రాష్ట్రం నలుమూలల నుండి యువజన నాయకత్వం పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కొట్నక్ ఆనంద్, బాలు, పెందూర్ దిలీప్, కిరణ్, అనిల్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి




- ఆలయాల్లో చోరీల నివారణకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి..
- భైంసా రూరల్ సిఐ నైలు

**భైంసా, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆలయాల్లో దొంగతనాల నివారణకు గ్రామ అభివృద్ధి కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భైంసా రూరల్ సిఐ నైలు సూచించారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో గ్రామ అభివృద్ధి, ఆలయ కమిటీ లతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడారు.. శాంతి భద్రతల పరిరక్షణ కు గ్రామల వారీగా సెక్టార్ లను ఏర్పాటు చేసి పోలీస్ అధికారులకు ఇంచార్జి బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమస్యలు ఉంటే సంబంధిత ఇంచార్జిలను సంప్రదించలన్నారు. అదే విధంగా గ్రామ పెద్దల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే, గంజాయి అమ్మితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశం లో రూరల్ ఎ. ఎస్. ఐ. మారుతి, గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యారంగ
## సమస్యలపై పోరాడాలి




**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
గతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మాజీ జిల్లా అధ్యక్షురాలు కళావతి మాట్లాడుతూ ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్యు 50 వసంతాల సభను సంఘం విజయవంతం చేయాలని కోరారు. కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలన్నారు. నాయకులు గణేష్, హరీష్, నికిత, ప్రీతి తదితరులున్నారు.

### ఈనెల 24 నుంచి మొక్కజొన్న
## కొనుగోళ్లు ప్రారంభం

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తమ మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని మార్క్‌ఫెడ్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘాల్లో కొనుగోళ్లను 24న ప్రారంభించనున్నట్టు తెలిపారు. క్వింటాల్ మొక్క జొన్నకు రూ.2225 ప్రభుత్వ మద్దతు ధరగా నిర్ణయించినట్టు వెల్లడించారు.



### గూడెం చెక్ పోస్ట్ వద్ద
## దేశీదారు స్వాధీనం



**ఆసిఫాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బుధవారం కాగజ్నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సిఐ ముత్యం రమేష్ పర్యవేక్షణలో గూడెం చెక్ పోస్ట్ వద్ద దేశీదారు సీసాలను పట్టుకున్నారు. చింతలమానపల్లి ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం చింతలమానేపల్లి మండలంలోని గూడెం చెక్ పోస్ట్ వద్ద గూడెం గ్రామానికి చెందిన బొమ్మ సాయి కృష్ణ (22) అనే వ్యక్తి రూ. 7380 విలువ చేసే 82 దేశీదారు సీసాలను తరలిస్తుండగా పట్టుకున్నారు.

ప్రభాత సమాచారం
MOVIE TIME
గురువారం । 24 అక్టోబర్ । 2024

# పుష్ప కోసం బాలీవుడ్ భామ



టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్ సినిమాలలో స్పెషల్ సాంగ్ అంటే అది ఫేమస్ అయినట్టే. ఆయన మొదటి సినిమా ఆర్యలో మొదలైన ఈ సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో సినిమాలో తప్ప ప్రతి సినిమాలో కొనసాగుతుంది. అ అంటే అమలాపురం, 36-24-36, రింగ రింగా, డియాలో డియాలా, జిగేల్ రాణి, లండన్ బాబు, ఊ అంటావా మావ.. సాంగ్‌లతో ప్రేక్షకులకు అలరించాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం పుష్ప ది రూల్. ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ శ్రద్ధ కపూర్ ఐటం సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే స్త్రీ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. అయితే పుష్పకి ఉన్న క్రేజ్‌కి శ్రద్ధ కపూర్ అయితేనే సరిగ్గా సరిపోతుందని అందుకనే స్త్రీ భామను ఇందులో తీసుకుబోతున్నట్లు సమాచారం.




## అమరన్ ట్రైలర్ అదుర్స్

మేజర్ ముకుంద్ జీవితంలోని కోణాలను ఆవిష్కరిస్తూ అమరన్ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ మేజర్ ముకుంద్ పాత్రలో నటిస్తుండగా.. సాయిపల్లవి మేజర్ సతీమణి ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో నటిస్తోంది. SK21గా వస్తున్న ఈ చిత్రానికి రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నాడు. అమరన్ ట్రైలర్‌ను బుధవారం లాంచ్ చేశారు. ట్రైలర్ కు ముందు మూవీ నుంచి కొత్త లుక్ విడుదల చేశారు. జవాన్ల చప్పట్ల మధ్య మేజర్ ముకుంద్-ఇందు వర్గీస్ హ్యాపీ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.

## అన్ని నమ్మేయాలి డ్యూడ్

### ప్రభాస్‌కు చిరు బర్త్ డే విషెస్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, కోస్టార్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రెబల్ స్టార్ నట వారసత్వాన్ని కొనసాగిస్తున్న పాన్ ఇండియా హీరో ప్రభాస్‌కు మెగాస్టార్ చిరంజీవి తనదైన శైలిలో బర్త్ డే విషెస్ చెప్పాడు. ప్రభాస్ మిర్చి సినిమాలోని పాపులర్ డైలాగ్‌ను చిరంజీవి గుర్తు చేస్తూ.. ఆ కట్ అవుట్ చూసి అన్ని నమ్మేయాలి డ్యూడ్.. అతను ప్రేమించే పద్ధతి చూసి, తిరిగి అమితంగా ప్రేమించేస్తాం.. అంటూనే పుట్టినరోజు శుభాకాంక్షలు డార్లింగ్.. ప్రేమానురాగాలతో, సుఖసంతోషాలతో రాబోయే సంవత్సరం గొప్ప కీర్తి ప్రతిష్ఠలు పొందాలని కోరుకుంటున్నాను.. అంటూ ట్వీట్ చేశాడు చిరు. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుండటం తోపాటు ప్రభాస్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతోంది.

## రాజా సాబ్..

గ్లోబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు బుధవారం కావడంతో వేడుకలను అభిమానులు ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం హర్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతుంది. ఎప్పుడెప్పుడా అని చూస్తున్న బర్త్ డే కానుక రానే వచ్చింది. సింహాసనం ఖాళీగా లేదు. సింహానం తనకు చెందిన వ్యక్తి కోసం ఎదురుచూస్తోంది.. అంటూ రాజసం ఉట్టిపడేలా తలకిందులుగా ఉన్న సింహాసనం ఫొటోను మేకర్స్ ఇప్పటికే షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా బర్త్ డే ట్రీట్ ఇస్తూ రాజాసాబ్ పోస్టర్ విడుదల చేశారు. రాజసం ఉట్టి పడే రాయల్ లుక్‌లో కొంచెం చమత్కారంగా, కొంచెం భయానకంగా కనిపిస్తున్న రాజాసాబ్ స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. రాజసం ఆయన బ్లడ్‌లోనే ఉంది. వివాదరహితుడైన పాలనాధక్షుడు 2025 ఏప్రిల్ 10న వస్తున్నాడు. దీనికే ఇలా అయిపోతే ఎలా ముందు ఉంది అసలైన పండగ.. అంటూ మేకర్స్ ట్వీట్ చేశారు . ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు.



# రుణమాఫీ, రైతు భరోసా కోసం బీఆర్ఎస్ పోరుబాట

■ నేడు ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక ■ మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండే ఈ పోరుబాట ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగానే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలోని రాంలీల మైదానంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సభ నిర్వహించనున్నారు. ఈ నెల 24న నిర్వహించే భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో సభకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. జన సమీకరణ కోసం గత కొన్ని రోజుల నుండి రూరల్ లోని ఆయా



గ్రామాల్లో పట్టణంలోని పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. కేటీఆర్ సభకు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో స్వాగత ఫ్లెక్సీలు, బ్యానర్ లు ఏర్పాటు చేశారు.

### సభకు ప్రజలు తరలిరావాలి...

కేటీఆర్ సభకు సర్వం సిద్ధం చేసినట్లు మాజీ మంత్రి జోగురామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. సభ ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించి.. సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు గానూ చేపడుతున్న సభకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని నేతలు విస్తృత ప్రచారం చేశారు. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతాంగంతో పాటు సామాన్య ప్రజానీకం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతో రైతులు అదే రెపడకుండా కేటీఆర్ సారధ్యంలో పార్టీ రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. పట్టణంలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న సభలో కేటీఆర్ రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంపై ప్రధానంగా ప్రసంగించనున్నారని జోగురామన్న తెలిపారు. ప్రజలకు భరోసా కల్పిం చేందుకు కేటీఆర్ చేపడుతున్న పోరు బాట సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, అన్నదా తలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, రౌతు మనోహర్, రమేష్ నారాయణ, పండ్ల శ్రీనివాస్, పాల్, సతీష్ పాల్గొన్నారు.

# రైతు చూస్తుండగానే చింతగూడలో ఎద్దును చంపిన పులి



**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

గత మూడు రోజులుగా పెద్దపులి సంచారం బోథ్ మండలంలో కలకలం రేపుతుంది. మండలంలోని వజ్జర్ అడవుల్లో పెద్దపులి సంచరిస్తుందని జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు ప్రకటన చేసిన మరుసటి రోజే అదే ఫారెస్ట్ అధికారులకు బుధవారం చింతలబోరి అడవుల్లో అనిమల్ ట్రాకింగ్ కొరకు తిరుగుతుండగా పెద్దపులి కనిపించిందని చాకచక్యంగా దాన్ని తప్పించుకొని వచ్చినట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల కంట పెద్దపులి కనబడడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. బుధవారం మధ్యాహ్నం చింతలబోరి అడవుల్లో ప్రత్యక్షమైన పెద్దపులి సాయంత్రానికి వజ్జర్ అడవుల గుండా చింతగూడ గ్రామ పరిసరాలలో సంచరిస్తూ కనిపించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. చింతగూడ గ్రామ శివారులో చేనులో మేతమేస్తున్న ఒక ఎద్దును చంపేసింది. గ్రామస్తులు గమనించి కేకలు వేయడంతో చింతగూడ అడవులకు పారిపోయింది. సాయంత్రం 6. 30 గంటల ప్రాంతంలో రేండ్లపల్లి గ్రామ శివారులో పెద్దపులి తచ్చాడుతూ కనిపించగా గ్రామస్తులు గమనించి



కేకలు వేయడంతో దగ్గర్లోని అడవిలోకి పారిపోయింది. కాగా రేండ్లపల్లి కొత్తపల్లి లక్ష్మీపూర్ జీడిపల్లి టివిటి గొల్లాపూర్ పార్డి.కె, పార్డి. బి, గ్రామస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పెద్దపులి ఏ క్షణంలో ఎక్కడి వెళుతుందో తెలియదని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. గ్రామస్తులు ఒంటరిగా ఉండకూడదని, ఒంటరిగా అడవుల్లోకి అసలే వెళ్లొద్దని సూచిస్తున్నారు. అదిగో పులి అంటే ఇదిగో పులి అని గ్రామస్తుల కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. పులి సంచారంతో మండల ప్రజలు హడలిపోతున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# గవర్నర్‌తో ట్రిపుల్ ఐటీ వీసీ భేటీ



**బాసర, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ రాజ్ భవన్ లోని గవర్నర్ కార్యాలయంలో బుధవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్ కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్‌లు వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్ల సమావేశంలో భాగంగా బాసర ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ బాసరలో కల్పిస్తున్న వసతులు, విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై వీసీ గవర్నర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

## సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్

**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా పకడ్బందీగా పత్తి కొనుగోలకు ఏర్పాట్లు చేయాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండలంలోని మిట్టల్, విజయ లక్ష్మీ, రైతు ఉత్పాదక జిన్నింగ్ మిల్లుల ను తనిఖీ చేశారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా 25 నుంచి పత్తిని కొనుగోలుకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరక్వింటాల్కు రూ.7,525 తో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు 8 నుంచి 12% లోపు తేమ ఉండేటట్లు చూడాలన్నారు. రైతులకు ఎ లాంటి ఇబ్బంది కలుగకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంద్రవెల్లి తహసిల్దార్ కా ర్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక తహశీల్దార్ మెంగు ప్రవీణ్, మార్కెట్ కార్యదర్శి దేవన్న, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# 2-కే రన్‌ను ప్రారంభించిన సీఐ

**బోథ్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా బోథ్ బస్టాండ్ నుంచి కుచలాపూర్ ఎక్స్ రోడ్ వరకు 2-కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, నిత్య జీవితంలో వ్యాయమం తప్పనిసరని, ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్,శిక్షణ ఎస్సై మధు కృష్ణ, సిబ్బంది, పెద్ద ఎత్తున యువతి, యువకులు పాల్గొన్నారు.

# భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనందరావు పటేల్

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ముథోల్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**



భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనంద్ రావ్ పటేల్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా ఎండి. ఫరూక్ అహ్మద్, డైరెక్టర్లుగా డి.రామేశ్వర్, నడిమిశెట్టి భూమన్న,షేక్ మౌల మియా, తోట రాము, రాథోడ్ రాంనాథ్, జాదవ్ సురేఖ, గడపలే దేవిదాస్, సట్ల కిష్టన్న, మాధవ్ రావ్, సుధాకర్ రావ్, కుంటోళ్ల విఠల్, కదం దత్తారం పటేల్ నియామక మయ్యారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న ఆనంద్ రావ్‌పటేల్‌కు పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

# అటవీ అనుమతులు ఇచ్చి అభివృద్ధికి సహకరించండి

## రాష్ట్ర పీసీసీఎఫ్‌ను కోరిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఉట్నూర్, అక్టోబర్ 23 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు అటవీ శాఖా అనుమతులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ దొబ్రియాల్‌ను కోరారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని అల్లంపెల్లి, అంకెన రాయదరి, వాయిపేట్ రోడ్ల నిర్మాణాలు అటవీ అనుమతులు లేకుండా నిలిచిపోవడంతో ఆ ప్రాంత ప్రజలకు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తొందరగా అనుమతుల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. కెనాల్ లైనింగ్ కు కూడ అనుమతులు ఇవ్వకపోవడం వల్ల కేనాల్ లు కూడ మరమ్మతులు చేయలేక పోతున్నామని ఎమ్మెల్యే పిసిసిఎఫ్ దృష్టికి తీసుకెళ్లారు. కవ్వాల టైగర్ జోన్‌లో ఉదయం పూట భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. లోకల్ వాహనాలకు ఎల్లావేళలా తిరుగేవిధంగా పాసులు ఇవ్వాలన్నారు. అడవిలోకి పశువుల మేతకు అనుమతించాలని కోరారు. నాయకులు రాజశేఖర్, సయ్యద్ ఇసాక్‌లు ఉన్నారు.

